

సరస్వతి ఆ ఆఫీసులో కొత్తగా చేరింది. ఈ మధ్యనే ప్రభుత్వం వారు ఆవిడకా ఉద్యోగం ఇచ్చేరు. సరస్వతి భర్త ఆ ఆఫీసులోనే పని చేసే వాడు. పెళ్ళయిన రెండేళ్ళకే సరస్వతి భర్త ఏక్సిడెంటులో పోయేడు. సరస్వతి డిగ్రీ పాసయింది.

అనాధగా వున్న సరస్వతి పరిస్థితి చూసి సెక్షను హెడ్డు వీర్రాఘవులు గారు ఎన్నో తంటాలు పడ ఎందరి కాళ్ళో పట్టుకోగా సరస్వతికా ఉద్యోగం వచ్చింది. వీర్రాఘవులు గారు అంత ప్రయాస పడడానికి కారణం సరస్వతి తండ్రి అతని స్నేహితుడు కావడమే.

సరస్వతి పెద్ద అందగత్తె కాకపోయినా చూడ్డానికి బావుంటుంది. మగ దక్షత లేదే. మనిషి బావుంటుంది... యింకేం.. ఆ ఆఫీసులో అందరికీ సరస్వతంటే అదో రకమైన ఇష్టం. అందరూ ఎప్పుడూ ఏదో ఒక పని కల్పించుకుని ఆమె చుట్టూ తిరుగుతూ ఏదో ఒకటి మాట్లాడుతూ వుంటారు.

అయితే అందరి కన్నా సరస్వతితో ఎక్కువగా మాట్లాడేవాడు సురేష్.

సరస్వతి పక్క సీటే సురేషుది.

అవసరమున్నా లేకపోయినా కల్పించుకుని ఆఫీసు విషయాలు గాని ఇంటి విషయాలు గాని రాజకీయాలు గాని సినిమాలు గాని ఏదో ఒకటి సరస్వతితో మాట్లాడుతూనే వుంటాడు సురేష్. అతనలా కల్పించుకుని మాట్లాడ్డం మిగిలిన వాళ్ళకంతగా నచ్చదు.

సరస్వతి మనోగత అభిప్రాయం ఎవరికీ తెలీక పోయినా సరస్వతికి అతనంటే యిష్టమేనని అతనంటే యిష్టం లేని వాళ్ళు చెప్పుకుంటూ వుంటారు.

సురేషు మనిషి బావుంటాడు. మంచి ఉద్యోగం ఆస్తి కూడా వుంది. బాధ్యతలాట్టే లేవు.

ఆ రోజు సరస్వతి ఆఫీసుకి ఆలస్యంగా వచ్చింది.

ఉదయం పది గంటలకి ఎండ చాలా తీవ్రంగా వుంది.

సరస్వతి తన సీట్లో కూర్చుని అలుపు తీర్చుకుంటోంది.

సురేషు అప్పుడే మేనేజరు రూములోంచి బైటికొచ్చాడు. సీట్లో కూర్చుని అటెండరు తెచ్చిన చల్లని మంచినీళ్ళు గడగడా తాగేసాడు. గ్లాసు కింద పెడుతూ సరస్వతి వైపు చూసేడు.

సరస్వతి అప్పుడే ఏదో ఫైలు పట్టుకుని మేనేజరు గారి రూములోకి వెళ్ళబోతోంది.

వెళుతున్న సరస్వతిని దగ్గరగా రమ్మని తల పంకించి సౌజ్ఞ చేసాడు.

సరస్వతి దగ్గరగా వచ్చింది.

సురేషు చుట్టూ చూసేడు. తనకి రెండో పక్క వుండే గుమస్తా ఆ రోజు రాలేదు. ఎదురుగా కూర్చునే గుమస్తా ఎవరితోనో హస్కులో పడ్డాడు.

చాలా రోజులబట్టి సరస్వతిని అడగాలనుకుంటున్న విషయం అడగడానికి మంచి సమయం దొరికిందతనికి.

"మధ్యాహ్నం లీలామహలులో ఇంగ్లీషు పిక్చరుకి వెళదామా!"

చిన్నగా ఎవరికీ వినపడనంత నెమ్మదిగా అడిగాడు. అలా అడగడమైతే అడిగాడేగాని అతని గుండె మాత్రం దడదడా కొట్టుకుంటోంది.

అతనంత చొరవగా అడుగుతాడని ఊహించని సరస్వతి చకితురాలయింది.

అయితే ఒక్క క్షణం ఆలోచించి తరువాత నెమ్మదిగా అలాగే అన్నట్టు తలాడించి తన పనిమీద వెళ్ళిపోయింది.

బిగపట్టిన ఊపిరిని నెమ్మదిగా విడిచిపెట్టాడు సురేషు.

సుతారంగా అడుగులు వేస్తూ వెళుతున్న సరస్వతి చెవి రింగులు గమ్మత్తుగా ఊగసాగాయి. ఆ రింగుల లాగే సురేషు మనసులో కోరికలు కూడా ఊగసాగాయి.

ఆ రోజు శనివారం. మధ్యాహ్నం ఆ ఆఫీసుకి సెలవు. అందుకే సినిమా ప్రోగ్రాం పెట్టాడు సురేషు.

ఆ సాయంత్రం...

సినిమా వదిలిన తరువాత ఇద్దరూ బీచికి వెళ్ళారు. చల్లగాలి కోసం సాయంత్రపు షికారు కోసం వచ్చిన జనంతో బీచంతా చాలా హడావుడిగా వుంది. ఆ హడావుడికి కాస్త దూరంగా ఇసుకలో ఒకరి కొకరు ఎదురుగా కూర్చున్నారిద్దరూ.

"సరూ!" నెమ్మదిగా పిలిచాడు సురేషు.

కొత్త పిలుపుకి కొంత ఆశ్చర్యపోయినా "ఊ" అంటూ తలపైకెత్తింది సరస్వతి.

"నేను... నేను" నసిగాడు సురేషు.

"ఊ... ఏమిటి నువ్వు"

క్వళ్ళను మార్కు కళ్ళతో రెప్పలార్పుతూ సురేషుని చూసింది సరస్వతి.

ఆ చూపుకే అయిసయి పోయేడు సురేషు.

"ప్రేమిస్తున్నాను"

ఎలాగయితేనేం మాట పూర్తి చేసేడు.

సరస్వతి ఊహించిందే ఆ మాట.

"మనం... మనం... పెళ్ళి చేసుకుందామా"

మళ్ళీ నసిగాడు సురేషు.

"అలాగే... కాని... నా విషయం నీకు తెలుసుగదా, నాలాంటిదాన్ని చేసుకోవడానికి మీ పెద్దవాళ్ళు ఒప్పుకుంటారా!"

సందేహంగా అడిగింది సరస్వతి.

"నీకా భయమే అక్కరలేదు. తప్పకుండా ఒప్పుకుంటారు. ఒప్పుకోక పోతే వాళ్ళనీ వాళ్ళ ఆస్తినీ కాదని మరీ నిన్ను పెళ్ళి చేసుకుంటాను. సరేనా. నాకు కావలసింది నువ్వు... ఆస్తిపాస్తులు కాదు."

సరస్వతి ఒప్పుకుందన్న సంతోషంలో గంభీరమైన ఉపన్యాసం ఇచ్చాడు సురేషు.

నిండుగా నవ్వింది సరస్వతి. ఇద్దరూ కలసి రోడ్డుమీదకొచ్చారు. ఆ రాత్రి హోటల్లో భోంచేసారు.

"సరూ! ఎలాగూ మనం పెళ్ళి చేసుకోబోతున్నాం కాబట్టి కాస్త ఎడ్వాన్సుగా..." అంటూ భోజనం చేస్తున్నప్పుడు సరస్వతిని చిలిపిగా చూసి కన్నుకొట్టాడు సురేషు.

సరస్వతి సిగ్గే అతనికి సమాధానం అయింది.

ఇద్దరూ రిక్షాలో సరస్వతి ఇంటికొచ్చారు. దారిలో సురేషు సరస్వతికి మల్లెపూలు కొన్నాడు.

సురేషుని గదిలో కూర్చోబెట్టి లోపలికెళ్ళింది సరస్వతి.

సురేషు సోఫాలో కూర్చొని సరస్వతితో తను గడపబోయే మధురక్షణాలను ఊహించుకోసాగాడు.

ఎదురుగుండా డబుల్‌కాట్. దానిమీద ఫోంబెడ్డు. దానిపైనున్న తెల్లని బెడ్‌షీటు ఆ మంచం మీద వెన్నెల పరచినట్టున్నది. దృశ్యం.

స్నానంచేసి తెల్లని పాలనురగలాంటి చీర కట్టుకుని సురేషు తనకోసం కొన్న మల్లెపూలను తలలో పెట్టుకుని చేతితో పాలగ్లాసు పట్టుకుని అపరమోహినిలాగ తన దగ్గరకు వచ్చిన సరస్వతిని చూసేసరికి సురేషుకి మతిపోయినంత పనయింది.

ఇంతకాలం సురేషు సరస్వతిలో వున్న ఆకర్షణనే చూశాడు... ఇప్పుడు అందాన్ని చూస్తున్నాడు.

ఎదురుగా అందాలరాశి.. ప్రక్కనే తెల్లని పానుపు.. సురేషు ఆత్రంగా సరస్వతిని పొదివి పట్టుకున్నాడు.

సరస్వతి ఆర్తిగా అతని గుండెల మీద వాలిపోయింది.

"సురేష్" మధురంగా పిలిచింది సరస్వతి.

"ఊ" సరస్వతి స్పర్శతో మైకంలో తేలిపోతూ బదులు పలికాడు సురేషు.

"నేనీ ఉద్యోగం మానేస్తాను సురేష్!" గోముగా పలికింది సరస్వతి గొంతు.

అయితే ఆ మాటలు విన్న సురేషుకి మాత్రం చిన్న షాక్ కొట్టినట్టయింది. అతని చేతుల పట్టు సడలింది.

"ఎందుకూ!" అర్థం కానట్టు అడిగాడు.

"ఎందుకేమిటి సురేష్! ఇప్పుడు నేను చేస్తున్న ఉద్యోగం నా మొదటి భర్త చనిపోయిన కారణంగా నా బ్రతుకు నిరాధారం అయిపోయింది కాబట్టి బ్రతుకు తెరువు కోసం ప్రభుత్వం వారు ఇచ్చింది. ఇప్పుడు నువ్వు నాకు జీవనాధారం కాబోతున్నావు. ఇంక నా బ్రతుకు తెరువుకి లోటేముంది. ఇప్పుడు మనకా సంపాదన ఎందుకు. నీతో కాపురం చేస్తూ నా మొదటి భర్త వలన కలిగిన సంపాదనను అనుభవించడం ఎంత నీచం. పైగా నాకిది ఇష్టంలేదు కూడా. ఇక నుండి నీకు భార్యనై నువ్వు ఆఫీసు నుండి వచ్చే వేళకు నీ కోసం ఎదురు చూస్తూ వుండడంలో వున్న ఆనందం ఆఫీసులో నీతో బాటుగా పని చెయ్యడంలో వుండదు...

రవిశాస్త్రిపై మాధురి కన్ను?

అమృతాసింగ్‌తో చెట్టాపట్టాలేసుకొని తిరిగి బహుళ ప్రచారం పొందిన క్రికెటర్ రవిశాస్త్రికి యిప్పుడొకమ్మాయి ఆ స్థానాన్ని ఆక్రమించబోతోంది. ఆమె ఎవరో కాదు...మాధురీదీక్షిత్‌ట.

లండన్ వెళ్ళిన రవిశాస్త్రికి యిటీవల ఈ అమ్మడు ఫోన్ చేసిందట. ఫోన్‌లో ఏం మాట్లాడిందో... ఏమో ఎవ్వరూ పసిగట్టలేకపోయారు గాని... ఫోన్‌లు చేస్తోందని మాత్రం కనిపెట్టగలిగారు.

మరి వీళ్ళిద్దరి మధ్య వ్యవహారమేమిటో ఎవరికీ అంతుచిక్కటంలేదు కాని అమృతా చేసినట్లు మాత్రం చెయ్యొద్దు అని సలహా పారేశారట.

మాధురి ప్రేమ వలలో చిక్కుకొని ఏమైపోతాడోనని బెంగపడుతున్నారట రవి అభిమానులు.



బొంబాయి రేవులో బెర్నార్డు షాగారు నౌకపై పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుట.

షా గారికి రవీంద్రుని ఆహ్వానము

శాంతినికేతనమునకు రమ్మనిరి

షా గారు రాజాలననుట

కలకత్తా, జనవరి 18 : (1933)

ఈ మధ్య రవీంద్రనాథ టాగూరునకు జార్జి బెర్నార్డు షా గారికి జరిగిన యుత్తర ప్రత్యుత్తరములను "విశ్వభారతి సమాచారము" ప్రచురించినది.

రవీంద్రుడీ క్రింది విధముగా బెర్నార్డుషా గారికి ఆహ్వానమంపెను.

"ఇండియాకు వచ్చినందులకు సుస్వాగతము, శాంతినికేతనమునకు రావలసినదిగా ఆహ్వానించుచున్నాము. మీరు వచ్చిన చాల సంతోషించెదము. మీ దంపతులిద్దరికి మా అభివందనములు."

బెర్నార్డు షా గారి ప్రత్యుత్తరము. "నేనిప్పుడు హిందూ దేశమును చూచుటకు రాలేదు. నేను ప్రయాణము చేయుచున్న నౌక బొంబాయి కొలంబోల యందు మకాము చేయుట చేత ఊరిలోనికి వెళ్లి వీధుల వంబడి కొన్ని గంటలు తిరిగెదను. యూరోపియను అస్పృశ్యులకు ప్రవేశమిచ్చు దేవాలయములకు వెళ్లెదను. ఈ పర్యటనము ఏర్పాటు చేసిన వారు క్రిక్కిరిసి యున్న రైళ్ల యందు 5 దినములు రాత్రి పవలు ప్రయాణము చేసి ఇండియాను చూడమనిరి. మధ్య మధ్య మాత్రము భోజనము చేయుటకు, తాజ్‌మహల్ చూచుటకు కొన్ని నిముషముల వ్యవధి నిచ్చెదరు. ఎక్కువగా ప్రయాణము చేసిన వాడనగుటచే అట్టివి నాకు నచ్చవు. పైగా నేను వృద్ధుడనగుట మూలమున అట్టి కష్టములకు చచ్చుట తప్పదు. మిమ్ములను చూడజాలనందుకు చాల విచారమగుచున్నది. ప్రస్తుత భారతదేశమందున్న పరిస్థితులు మాటల స్థితిని మించి పోయినది. దానిని నే[illegible] బాగుగ గ్రహించితిని."

(1933, జనవరి-25
ఆంధ్రపత్రిక వీక్లీ నుంచి)

ఏమంటావు... అందుకే నేను ఉద్యోగం మానేస్తాను. మనం సోంవారం ఉదయాన్నే రిజిస్ట్రాఫీసుకి వెళ్లి పెళ్లి చేసుకుందాం. ఆ వేళే నేను ఉద్యోగానికి రాజీనామా లెటరు పంపించేస్తాను."

సురేషు గుండెల మీద వాలిపోయి తన్మయత్వంతో ప్రేమగా చెప్పుకుపోతోంది సరస్వతి.

సురేషుకి మాత్రం చెవుల్లో చీమలు కుడుతున్నట్లనిపిస్తోంది సరస్వతి మాటలు వింటూ వుంటే.

సరస్వతి చెప్పడం పూర్తి చేసేసరికి సురేషులో పూర్తిగా చలనం వచ్చింది.

ఉద్యోగంలేని సరస్వతి దరిద్రగొట్టు మొహం అతని కళ్లముందు కనబడింది.

అంతే... సోఫాలోంచి ఒక్క ఉదుటున లేచాడు సురేషు.

ఏం జరిగిందో సరస్వతికి అర్థమయ్యేలోపుగానే-

"సరస్వతీ! నాకు అర్జంటు పనొకటి జ్ఞాపకం వచ్చింది... వొస్తాను...గుడ్‌బై."

అంటూ.. సరస్వతి పిలుస్తున్నా వినిపించుకోకుండా గబగబా ఆ గదిలోంచి బైటికి వెళ్లిపోయాడు సురేషు.

సురేషు వెళ్లిపోయాక తనలో తను నవ్వుకుని తలుపేసుకుంది సరస్వతి.

సోమవారం ఉదయం ఆఫీసులో సరస్వతికి సురేషు మరి కనబడలేదు.

ఈ కాలం కుర్రాళ్ళు

నాల్రోజులు పోయాక.. ఓ రోజు సాయంత్రం..

సరస్వతి ప్రక్క వీధిలో వున్న వీరరాఘవులు గారింటికి వెళ్లింది.

సరస్వతి వెళ్లేసరికి వీరరాఘవులుగారు వీధి వరండాలో కూర్చుని ఏదో మేగజైన్ తిరగేస్తున్నారు.

సరస్వతిని చూడగానే "రామ్మా... రా" అంటూ సాదరంగా ఆహ్వానించేరు.

"థాంక్సండి! [illegible] చేసింది. ఆ రోజు [illegible] కనబడలేదు."

జరిగిన విషయమంతా వివరించింది సరస్వతి.

"ఇంక కనబడడు లేవమ్మా! ట్రాన్స్‌ఫరుకి అప్లయి చేశాడు. అందాకా లీవు పంపించాడు. ఈ కాలం కుర్రాళ్ళకి ఆడది కావాలి .. దాని డబ్బు కావాలి... దాని బాధ్యత మాత్రం అక్కరలేదు."

నవ్వుతూ అన్నా ఆయన గొంతులో తీవ్రత ధ్వనించింది.

ఆయనవంక కృతజ్ఞతగా చూసి ఇంటిలోపలికి నడిచింది సరస్వతి.

* * * * * *

"హ... హ... హ" గది పైకప్పు ఎగిరిపోతుందేమో అన్నంత బిగ్గరగా నవ్వేరు వీరరాఘవులుగారు.

ఆయన చేతిలో అప్పుడే వచ్చిన వారపత్రిక వుంది.

ఎప్పుడూ గంభీరంగా వుండే వీరరాఘవులుగారు అన్నీ మరిచిపోయి అంతలాగ నవ్వేసరికి ఆ ఇంట్లో వాళ్లందరూ ఆశ్చర్యపోయేరు.

"ఏమమ్మా! నువ్వు కోరిన ప్రకారమే నువ్వుద్యోగం మానెయ్యడానికి ఒప్పుకునేగదా మా వాడు నిన్ను పెళ్లి చేసుకున్నది. అటువంటప్పుడు మావాడ్ని ఈ కథలో మాత్రం పనికిరాని వెధవని విలనుగా చేసి పారేసేవే. ఇది అన్యాయం కదూ!"

పత్రికలో పడిన కథని చూపించి నవ్వుతూ కోడల్ని అడిగారు వీరరాఘవులుగారు.

ఆ కథ రాసింది వీరరాఘవులుగారి కోడలు సరస్వతి.

మామగారు అలాగడిగేసరికి సిగ్గుపడి పోయింది సరస్వతి.

"కథ రాసింది నేనే అయినా అలా రాయమన్నది మాత్రం మీ అబ్బాయిగారే మామయ్యా!"

తలొంచుకునే సమాధానం చెప్పింది సరస్వతి.

"అవును.. నాన్నా! మా మధ్య జరిగిన విషయాన్ని ఈ విధంగా తమాషాగా కథ రాయమని సరూకి సలహా ఇచ్చింది నేనే."

మధ్యలో కల్పించుకుని చెప్పాడు అప్పుడే ఆ గదిలోకి వచ్చిన సురేషు.

కొడుకుని కోడల్ని ఒకసారి చూసి తనలో తానే ముసి ముసిగా నవ్వుకుంటూ పత్రికా పఠనంలో మునిగిపోయారు వీరరాఘవులుగారు.